రూడుపు కథ

# కుబుసం

ఎస్. మోహనహరి



రాత్రి పదిగంటలు.

హాలిడే స్పెషల్ ట్రయిన్ నాగులపల్లి స్టేషన్ దాటి గంటకి వంద కిలోమీటర్ల వేగంతో పరుగెడుతోంది. మరో పది నిమిషాలలో ట్రయిన్ యాక్సిడెంట్‌కి గురి కాబోతోందని, దాదాపు ఎనిమిది బోగీలు తుక్కుతుక్కయిపోయి ప్రయాణీకులందరూ అతి భయంకరంగా చావుకి దగ్గరవుతున్నారని ఎవ్వరికీ తెలీదు.

త్రీటయిర్ కోచ్‌లో శ్రేయ తన కొడుకు ప్రశాంత్‌ని ప్రక్కన పడుకోబెట్టుకుని నిదురపోతోంది. పెళ్ళయిన పదేళ్ళ వరకు పిల్లలు పుట్టకపోతే మహబూబ్‌బాద్‌లోని కొరివీరన్నని మొక్కుకుంది. ఫలితంగా ప్రశాంత్ పుట్టాడు. వాడంటే ఆమెకి పంచ ప్రాణాలు.

సరిగ్గా... అప్పుడే శంకరపల్లిలో ఆగాల్సిన గూడ్సుబండి ఆగలేదు. డేంజర్ సిగ్నల్ దాటి వచ్చేస్తోంది. అందులోని డ్రైవర్ మాంచి నిషాలో ఉన్నాడు. వాడితో బాటు అతని అసిస్టెంట్ కూడా మత్తులో జోగుతున్నాడు.

సింగల్ లైన్!!!

రెండు ట్రైయిన్‌లు అతివేగంగా ఒకదానికొకటి ఎదురుగా ప్రయాణిస్తున్నాయ్!

హాలిడే స్పెషల్ డ్రైవరు ఎదురుగా వస్తున్న గూడ్సు బండిని గమనించాడు. బ్రేక్ అప్లై చేశాడు.

కానీ, జరగకూడనిది జరిగిపోయింది.

ఒక బ్రహ్మాండమైన శబ్దం!!!

కల్లోలం!

నిశ్శబ్దంగా వీచేగాలిలో రోదనలు... కేకలు... ఆర్తనాదాలు.

వెన్నెల కూడా వెక్కిపోయింది!!

కొందరు ప్రయాణీకులు, కాలో, చెయ్యో పోగొట్టుకుని గిలగిల ఒడ్డున పడిన చేపల్లా కొట్టుకుంటున్నారు.

ఎన్నో చేతులూ, కాళ్ళూ, తలలు విడిపోయి గాలిలోకెగిరి దూరంగా పడిపోయాయి.

శ్రేయ వంద గజాల దూరంలో పచ్చగడ్డిలో ఎగిరిపడిపోయింది.

ఆమెకి స్పృహ వచ్చాక పరిస్థితిని అర్ధం చేసుకుంది.

సడెన్‌గా ఆమె మెదడులో ఒక భయంకరమైన జర్క్!!!

అప్పుడే బెదిరి పొదలోకి పరుగెడుతున్న కుందేలుని చూసింది.

చెదిరిన జుట్టు, రక్తసిక్తమైన పీలికలైన బట్టలతో పిచ్చిగా కుందేలు వెళ్ళినవైపు పరుగెత్తింది.

"ప్రశాంత్! ఆగరా... పడ్తావు... ఆగు... పిచ్చిగా అరుస్తూ పరుగెడుతుంటే ఆమె కాళ్ళకి పల్లేరుకాయలు గుచ్చుకుంటున్నాయ్, అప్పుడామె బాధపడే స్థితిలో లేదు!

తనెవరో, ఎక్కడికి వెళ్తుందో ఆమెకే తెలీటం లేదు.

ఆమెకి తెలిసిందల్లా ఒక్కటే —

తన కొడుకు ప్రశాంత్!!! వాడికి ఏమౌతుందోనని భయం!

శ్రేయ గుంటలో పడిపోయింది. అది చేతులకి ముళ్ళు గుచ్చుకుంటున్నాయ్. చీర కుచ్చులు చిరిగిపోయి పీలికలు అయిపోతున్నాయ్.

బ్లౌజు చిరిగిపోయి వెన్నెల కాంతిలో ఆమె ఒళ్ళు



బంగారు ముద్దలా కనిపిస్తోంది.

ఆమె ఎంతదూరం పరుగెత్తిందో ఆమెకే తెలీదు.

సరాసరి లంబాడోళ్ల 'తండా' కట్టుకున్న గుడిసెల దగ్గరికెళ్ళింది.

''ప్రశాంత్! ప్రశాంత్!! ప్రశాంత్!!!''

శ్రేయ ఒక్కొక్క గుడిసె దగ్గరికెళ్ళి పిలువసాగింది.

అక్కడున్న వాళ్ళందరూ బెదిరిపోయి బయటకు వచ్చారు.

రక్తసిక్తమైపోయిన ఆడమనిషిని చూసి భయంతో బిత్తరపోయారు.

శ్రేయ ఉన్నట్లుండి ప్రశాంత్ వయసంతటి కుర్రాన్ని చూసి వాడి దగ్గరికి పరుగెత్తుకెళ్ళింది. బలంగా వాటేసుకుంది.

''ప్రశాంత్! ప్రశాంత్!!'' అంటూ ఆ కుర్రాడి వొళ్ళంతా ముద్దులతో నింపేసింది.

అప్పుడే ఒకతను వచ్చి రొప్పుతూ... వెమట్లు కార్చుకుంటూ ట్రైయిన్ యాక్సిడెంట్ గురించి చెప్పాడు.

అందరికీ అర్థం అయిపోయింది!

ఆ కుర్రవాడి తల్లి శ్రేయ దగ్గరకు వచ్చి ఓదార్పుగా... ఆప్యాయంగా వాటేసుకుంది.

శ్రేయ చెదిరిన బట్టలను సవరిస్తూ 'దామ్మా. దా' అంటూ గుడిసెలోకి తీసుకెళ్ళింది. వాళ్ళ వెనకాలే పన్నెండేళ్ల కుర్రవాడు కూడా లోపలికి వెళ్ళాడు.

లంబాడోళ్ళు అందరూ యాక్సిడెంట్ జరిగిన చోట పరుగెత్తారు.

ఒకే ఒకతను అక్కడే నిల్చుండిపోయాడు.

అతని మొహంలో ఆశల తుఫాను చెలరేగుతుంది. దురాశ కుబుసంలా అతని ఒళ్ళంతా కప్పేస్తూంది.

అతని కళ్ళల్లో శ్రేయ మెడలోని బంగారు నగలు, గాజులు, ఉంగరాలు నాట్యమాడుతున్నాయ్

ఒంటరి ఆడది!

పిచ్చి పట్టిన ఆడది!!

ఒళ్ళంతా బంగారమున్న ఆడది!!!

ఇలాంటి అవకాశం మళ్ళీ మళ్ళీ దొరకదు. ఆ నగలన్నీ తీసుకుంటే తన దారిద్ర్యం తీరిపోతుంది. తన భార్య ప్రతి రోజు కట్టెలు కొట్టి సనత్‌నగర్ కెళ్ళి అమ్ముకోవాల్సిన పనే ఉండదు.

కుబుసం తొడిగిన కుత్సితాలోచనలు, వ్యూహాలు అతణ్ని వక్రమార్గం పట్టించేస్తున్నాయ్.

అతను ఒక నిర్ణయానికి వచ్చాడు.

గుడిసెలోపలి కెళ్లాడు.

భార్య రెక్కపట్టుకుని బయటకు లాక్కొచ్చాడు

ఆమె ప్రశ్నార్థకంగా అతనివైపు చూసింది.

"పుల్లీ! గిట్లాంటి మోకా మల్లొకసారిరాదు. దాన్ని సంపి నగలు తీస్కుందాం...

అతని మాటలు పూర్తవకముందే పుల్లమ్మ పులిలా ఎదురుతిరిగింది.

"నీకేం పోగాలమొచ్చిందిరా. గట్ల చేసినవంటే ఉరిసిచ్చ పడ్తది. గట్లాంటి మాటలు మల్లా అనకు. ఎర్కయిందా?"

"అది గాదే..."

"చుప్. మాట్లాడకు మల్లా" పుల్లి మళ్ళీ గుడిసె లోపలికెళ్ళింది.

అతను... పుల్లమ్మ మొగుడు... ఆలోచిస్తున్నాడు.

గుడిసె లోపల పుల్లమ్మ కొడుకు రాంసింగ్ శ్రేయ పైన జాలిగా చూస్తూ కూర్చున్నాడు.

పుల్లమ్మ మొగుడు ఫూల్‌సింగ్ తన నిర్ణయం మార్చుకోలేదు.

మెల్లిగా గొడ్డలి అందుకున్నాడు.

బండరాయి దగ్గరికెళ్ళీ సాన బెట్టటం మొదలెట్టాడు.

"సర్... సర్... సర్..."



## అంతలోనే

త్రాగుడునీ, బోయ్‌ఫ్రెండ్స్‌నీ ప్రక్కనే పెట్టేసి, పూజాభట్ అకస్మాత్తుగా బుద్ధిమంతురాలైపోయింది. వెంట వెంటనే మూడు సినిమాలకి (షారుఖ్ ఖాన్, రిషీకపూర్, అతుల్— హీరోలు) సంతకం చేసేసింది. ఈ అమ్మాయిలో మార్పుని చూసి, ఎంతోమంది సంతోషపడిపోయారు. ఓ సినిమా ముహూర్తపు షాట్‌కి వచ్చిన పూజాని 'షూస్' విడిచి రమ్మన్నారు. అంతే! ఆ అమ్మాయి ఇంతెత్తున ఎగిరింది— 'చెప్పుల్లేకుండా నేను అడుగు క్రిందపెట్టను' అని ఖరాఖండిగా చెప్పేసింది.

—జెమిని

శబ్దం విని రాంసింగ్ బయటకు వచ్చాడు. తండ్రి చేస్తున్న పని గమనించాడు. కిరుక్కున వెనక్కి తిరిగి తల్లి దగ్గరికొచ్చి చెవిలో మెల్లిగా చెప్పాడు.

పుల్లి నిలువెల్లా వణికిపోయింది.

ఆమెకి ఫూల్‌సింగ్ బుద్ధి తెలుసు!!

జరగబోయే సంఘటన వ్యూహించుకుని భయంతో దిక్కుతోచక కొడుకువైపు చూసింది.

"అమ్మా! నేనీ అమ్మగారిని తోలుకుపోయి నాగులపల్లి స్టేషన్‌కాడ దిగబెడ్తా".

పుల్లి కొడుకువైపు నిశితంగా చూసింది.

నాగులపల్లి వరకు నడిచి వెళ్ళాలంటే ఎనిమిది మైళ్ళు నడవాలి.

అర్ధరాత్రి! చిక్కటి చీకటి!! వెన్నెల తొలగిపోయిన చీకటి!!

"నాగులపల్లి చాన్దూరం. పోతావా?"

"పోతా..." రాంసింగ్ కళ్ళల్లో ధైర్యం, పట్టుదల ఉట్టి పడుతుంటే పుల్లి సంతోషం, దుఃఖంతో అతణ్ని దగ్గరకు లాక్కుని బుగ్గల మీద ముద్దుల వర్షం కురిపించింది.

పుల్లమ్మలో తెగింపు వచ్చింది.

అప్పుడామె మనసులో కొడుకు గురించి ఆలోచన లేదు. తన ప్రాణం పోతుందనే భయం లేదు. కానీ, ఎందుకో ఆమె గుండె చెరువైపోయింది. కన్నీళ్ళు పొంగుతున్నాయ్ — కట్టలు త్రెంచుకున్నట్లు!

నిబ్బరం కోల్పోయి మళ్ళీ తన కొడుకుని గట్టిగా వాటేసుకుంది. బోరున ఏడ్చేసింది.


గుడిసెలో నుంచీ 'ఏం చేస్తున్నావయ్యా?" అని కేకేసింది.

ఫూల్‌సింగ్ మాట్లాడలేదు. గొడ్డలి నూరుతున్నాడు.

పుల్లి శ్రేయని నిల్చోబెట్టింది. ఆమె చేతిని కొడుకు చేతిలో పెట్టింది.

"రామ్‌! పయిలా బిడ్డా! నాగులపల్లికెల్లు. గక్కడి మాస్టరు మంచోడు" అంది.

రాంసింగ్ శ్రేయ చెయ్యందుకుని అడ్డదారిన...






## నవ్వు

"బాస్ వేసిన జోకులకి నవ్వు రాకపోయినా నవ్వుతారేం?" శంకర్రావు శ్రీనుని అడిగాడు.

"దానివల్ల సెన్సాఫ్ హ్యూమర్ లేకపోవచ్చుకాని, సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ వుంటుంది" అన్నాడు శ్రీను.

— పద్మశ్రీ (మాణిక్యారం)

తండ్రికి కనిపించకుండా బయల్దేరాడు.

పుల్లమ్మ నిట్టూర్పు విడిచింది.

ఫూల్‌సింగ్‌కి వినిపించేలా 'రామ్‌! అమ్మని గుడిసెలో పడుకోనీ, మనం పక్క గుడిసెలో పడుకుందాం" అంది.

ఆ మాటలు ఫూల్‌సింగ్ విన్నాడు.

ఒక గంట తర్వాత మెల్లగా గుడిసెలోపలికి ప్రవేశించాడు.

అతని చేతులు వణుకుతున్నాయ్.

భయం! భయం!!

ఆ భయాన్ని జయించే దురాశ కుబుసం అతని కళ్ళలో కనికరం లేకుండా చేస్తోంది.

మళ్ళీ ఫూల్‌సింగ్ ఒంట్లో అదోలాంటి ఉద్వేగం ... భయం!

మరో వైపు మానవత్వం మరిచిపోయేలా చేసే మనసులో పేరుకుంటున్న దురాశ! దాని ఫలితంగా తెగింపు అనే కుబుసం అతని శరీరాన్ని ఆక్రమించేసింది.

పది నిమిషాల తర్వాత గుడిసెలోంచి ఫూల్‌సింగ్ 'పుల్లీ!!" అంటూ భయంకరంగా అరిచాడు.

మొండెం నుంచీ తల వేరు పడింది. గొడ్డలి కంటుకున్న పుల్లమ్మ రక్తం నేలమీద బొట్లు బొట్లుగా పడుతున్నాయ్.

సరిగ్గా అదే సమయంలో —

శ్రేయ 'అమ్మా!' అంటూ మూల్గింది.

ఆమె కాలిలో తుమ్మ ముల్లు గుచ్చుకుంది.

రాంసింగ్ ఆమె కాలికి గుచ్చుకున్న ముల్లుని పీకి పారేశాడు.

వాళ్ళిద్దరూ నాగులపల్లి ఔటరు సిగ్నల్ దాకా వచ్చేసరికి రాత్రి రెండయింది!

ఔటర్ సిగ్నల్ కిరోసిన్ దీపం ఆరిపోయినందుకు పాయింట్స్‌మన్ యాదగిరి అక్కడికి వచ్చాడు.

దీపం వెలిగించి ఔటరు సిగ్నల్ పోస్ట్ మీద్నుంచీ దిగుతున్న అతనికి వాళ్ళిద్దరు కనిపించారు.



## గోల

"అక్కయ్యా మీ కుట్టు మిషన్ చప్పుడు భరించలేకున్నాము. ఈ నూనె కాస్త దాంట్లో పొయ్యండి గోల తగ్గుతుంది"

"నా ముద్దుల చెల్లీ, ఈ నూనెను యిలాగే తీసుకెళ్లి ముందు మీ రేడియోలో పొయ్యి దాని చప్పుడుకు రాత్రిళ్లు నిద్ర పట్టక ఛస్తున్నాము!!"

— సిరిసిల్లా రషీద్ శిషక్ (దోస్నాల్)

భయంతో 'ఎవడ్రా అది?' అని అరిచాడు.

రాంసింగ్‌కి ధైర్యమొచ్చింది.

'దొరా! శంకరపల్లి దగ్గర ట్రైయిన్ టక్కరయింది. గక్కడి నుండి ఈ అమ్మ వస్తుంటే దొంగలు ఎంట పడింద్రు. నేను గాళ్ల నుంచి తప్పించి తీసుకొచ్చినా. శంకరపల్లి కూడా అంతా గడబిడగా ఉంది. గందుకే ఈడికి తీస్కొచ్చిన...'

పాయింట్స్‌మన్ యాదగిరి ఆమె వైపు చూశాడు. చీకట్లో ఆమె ఒళ్ళు మెరిసిపోతుంటే కామం కుబుసం అతని ఒళ్లంతా వ్యాపించిపోయింది.

తన చేతిలోని రైల్వే దీపం పట్టుకుని ఆమె దగ్గరకు వచ్చాడు.

ఒంటి నిండా నగలు!

పిటపిటలాడే ఒంపులు!!

అతనికి పిచ్చెక్కినట్లయింది.

'ఒరేయ్! నువ్విన్నే ఉండు. ఏమంటున్నా?' అంటూనే యాదగిరి ఆమె చెయ్యి పట్టుకుని సిగ్నల్ పోస్ట్ క్రిందకి తీసుకెళ్ళాడు.

శ్రేయ ఎక్కడో చూస్తోంది. ఆమె చూపులు ప్రశాంత్ కోసం ఎదురు చూస్తున్నట్లున్నాయ్.

యాదగిరి మెల్లిగా ఆమె ఒంటి మీద చెయ్యేశాడు.

ఆమె ఎదురు తిరగలేదు.

అతనికి అదోలాంటి భయంలో కూడా తెగింపు వచ్చింది. ఆమెని నేలమీద పడుకోబెట్టాడు.

రాంసింగ్ అంతా చూస్తున్నాడు.

అతని చిన్నారి గుండెలో భయం!!!

అంత కష్టపడి ఆమెని తీసుకొస్తే ఒక దుర్మార్గుడు ఆమె శీలాన్ని దోచుకోవాలని ప్రయత్నిస్తుంటే భయంతో నిలువెల్లా వణికిపోయాడు.

మనిషి చాలా భయపడి పోయినప్పుడు అతనిలో తెగింపు, ధైర్యం వచ్చేస్తాయి — కొన్ని సందర్భాలలో.

అదే జరిగింది.

రాంసింగ్ అటూ ఇటూ చూశాడు.

ప్రక్కన పెద్దరాయి కనిపించింది.

ఆ రాయి అందుకుని యాదగిరి దగ్గరికెళ్ళాడు. వెనక నుంచీ అతని తల మీద ఆ రాయితో దెబ్బ మీద దెబ్బ వేసేశాడు.

యాదగిరి తల బద్దలైంది!!!

అక్కడికక్కడే పక్కకి పడిపోయాడు.

"అమ్మా! లే పోదాం! పద"

రాంసింగ్ అప్పుడు పన్నెండేళ్ళ కుర్రాడిలా లేడు. పెద్దవాడిలా ఆమె చెయ్యందుకుని స్టేషన్ వైపు నడిచాడు.

రాంసింగ్ సరాసరి స్టేషన్ మాస్టారు దగ్గరికెళ్ళాడు.

రాంసింగ్ బట్టల మీద నెత్తుటి మరకలు!

పిచ్చి చూపులు చూస్తున్న శ్రేయ!!

వాళ్ళిద్దరిని చూసి స్టేషన్ మాస్టారు భయపడిపోయాడు.

"ఏమైంది? ఈ రక్తం ఎక్కడది? ఈమె ఎవరు??" అన్నాడు.

రాంసింగ్ అరమరికలు లేకుండా జరిగినదంతా చెబుతుంటే మాస్టారు మొహంలో రంగులు మారసాగాయి.

మళ్ళీ మరో కుబుసం!!!

యాక్సిడెంట్‌లో ప్రాణాలతో బ్రతికిన శ్రేయని ఆమె తాలూకు వాళ్ళకి అప్పచెప్పితే కాస్తో కూస్తో ఇనాం దొరకవచ్చు.

దానితో బాటు అటు ఒక మహిళని క్షేమంగా ఇంటికి చేర్పించినందుకు ఇటు డ్యూటీలో ఉన్న పాయింట్స్‌మన్‌ని చూపిన వాడిని చట్టానికి అప్పచెప్పినందుకు తనకి జి.ఎం. అవార్డు లభించడం ఖాయం!!

ఒక్క దెబ్బతో రెండు పిట్టలు!!!

స్టేషన్ మాస్టరు ఆలస్యం చేయక పోలీసులకు ఫోన్ చేశాడు.

వాళ్ళు వచ్చే వరకు ఎర్ర జెండాలోని కర్రని తీసి రాంసింగ్‌ని పట్టుకుని గొడ్డుని బాదినట్లు బాదేశాడు.

రాంసింగ్ అమాయకమైన మనసు బెదిరిపోయింది.

భయంతో... మోకాళ్లమీద, వీపుమీద, ఎక్కడ పడితే అక్కడ దెబ్బలు పడుతుంటే 'అమ్మా' అని అరిచాడు.

అలా రాంసింగ్ అరిచినప్పుడల్లా శ్రేయ ఉలిక్కి పడుతోంది. పిచ్చి పిచ్చిగా... జాలిగా అతనివైపు చూస్తోంది.

ఆమెలో మెల్లిమెల్లిగా మార్పు వస్తోంది.

తన కళ్ళెదుటే తన కొడుకుని కొడుతున్నట్లనిపించిందామెకి.

"ఆగండి..." శ్రేయ గట్టిగా అరిచింది.

ఉన్మాదినిలా కనిపిస్తున్న శ్రేయ అలా అరిచేసరికి మాస్టరు దిగ్భ్రాంతితో నిలబడిపోయాడు.

"ఆ కుర్రవాడ్ని ఎందుకలా కొడుతున్నారు? మీరు మనుషులా? పశువులా??" కళ్ళెర్ర చేస్తూ రాంసింగ్‌ని దగ్గరకు లాక్కుంది.

"అది కాదు, మేడమ్! మీరు ట్రయిన్ యాక్సిడెంట్లో అదృష్టం కొద్దీ బ్రతికి బయటపడ్డారు. మీ నగలను కొట్టెయ్యాలని వీడు మిమ్మల్ని పది కిలోమీటర్లు నడిపించి తీసుకొస్తుంటే మా పాయింట్స్‌మన్ చూసి అడ్డుపడ్డాడు. మా వాణ్ని రాయితో తల బద్దలకొట్టి చంపేశాడు. నేను అడ్డుపడకపోతే మిమ్మల్ని చంపి మీ నగలు ఎత్తుకుని పారిపోయేవాడు."

కాదు... ఒరేయ్! అబద్ధం చెప్పకురా బోసిడికే. ఈ అమ్మని బచాయించాలని నీకాడికి తీసుకొస్తే కొడ్తావురా బడకావ్ సాలే! నిన్ను... నిన్ను... నీ పాయింట్స్‌మన్‌ని చంపినట్లు చంపెస్తా.

గంట కొట్టె ఇనుపరాడ్ అందుకుని అతణ్ణి కొట్టబోయాడు రాంసింగ్.

"చూశారా? చూశారా? వేలెడంత లేదు. అందరిని చంపాలని ఎగబడుతున్నాడు" అన్నాడు స్టేషన్ మాస్టర్ పళ్ళు నూరుతూ.




## ఒళ్ళుమంట

రవీనాటాండన్‌కి కరిష్మాకపూర్ అంటే ఒళ్ళుమంట అని అందరికీ తెల్సు! ఆమె నోరు విప్పిందంటే కరిష్మాని ఏదో ఒకటి తిట్టిగానీ వూర్కోదు. ఈ మధ్యన ఒక ఇంటర్వ్యూలో— 'క'తో మొదలయ్యే ఏ పదమన్నా నాకు పరమ అసహ్యం" అని డిక్లేర్ చేసింది.

ప్చ్! కమల్ సాదన్హా పేరు కూడా 'క'తోనే మొదలవుతుందని రవీనా ఆ క్షణంలో మర్చిపోయి వుంటుందా?

—జెమిని





# కార్టూన్స్ వేయడం ఎలా? 95

***సత్యమూర్తి సలహాలు**









బి.వి. సత్యమూర్తి, శ్రీ సత్యసాయి డిజైనింగ్ స్టూడియోస్
11–4–661, రెడ్‌హిల్స్, హైదరాబాద్–500 004.

శ్రేయ ఆలోచిస్తోంది.

ఒక్కొక్క సంఘటన ఆమె గుర్తుకి తెచ్చుకుంటోంది.

ప్రశాంత్ గుర్తుకి రాగానే నీర్సంగా సిమెంట్ బెంచీ మీద కూర్చుండిపోయింది.

ఆమె కళ్ళల్లో కన్నీరు ఏరై ప్రవహిస్తోంది.

ఆ దుఃఖంలో రాంసింగ్ గురించి ఎలాంటి ఆలోచనలు రావటం లేదామెకి. పోలీసులు జీపులో వచ్చేశారు.

స్టేషన్‌మాస్టర్ వాళ్ళతో రాంసింగ్ గురించి చెప్పాడు. శ్రేయ మానసిక పరిస్థితిని వివరించి చెప్పాడు.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ రాంసింగ్ గొంతు పట్టుకుని దగ్గరకు లాగాడు.

ఛెళ్!... ఛెళ్!!... ఛెళ్!!!

రాంసింగ్ చెంపల మీద దెబ్బలు పడుతున్నాయ్.

"రాస్కెల్! నీకు బంగారం కావాలా? ఇప్పిస్తా. మాదర్‌చోత్‌కే బచ్చే... ఒరేయ్ ఈ ముండా కొడుక్కి సంకెళ్ళు వేసి స్టేషన్‌కి లాక్కెళ్ళండి. అక్కడ చూద్దాం వీడి సంగతి".

"అయ్యా! మీ బాంచను. నేనేం తప్పు చేయలేదయ్యా. అమ్మని నా పానంకంటే జాస్తిగా చూస్కుని ఈడికి తీస్కొచ్చినా ఈ అమ్మకోసం మా అమ్మ సచ్చిపోయిందయ్యా. నిజం చెబుతున్నా

రాంసింగ్ దీనాలాపన ఎవ్వరూ వినిపించుకోవడం లేదు.

శ్రేయకి గతం ఏమీ గుర్తుకి రావటం లేదు.

ఆమెకి ట్రయిన్‌లో తన కొడుకు తన ప్రక్కన పడుకున్న సంగతి మాత్రమే గుర్తుంది. అంతే!!

ఆమె మనసు తన కొడుకు గురించి రోదిస్తోంది!

పోలీసులు ఒక మంచి కేసు దొరికిందని సంబరపడిపోతున్నారు!!

దొంగని పట్టించి ఒక ప్రయాణీకురాలిని కాపాడినందుకు డివిజినల్ రైల్వే మేనేజర్ నుంచి లభించే అవార్డుని తలుచుకుని స్టేషన్ మాస్టర్ మురిసిపోతున్నాడు!!!

రాంసింగ్ గుండెలు మాత్రం అదిరిపోతున్నాం

తల్లిని పోగొట్టుకున్న దుఃఖం!

పోలీస్ స్టేషన్‌లో పడే దెబ్బలు వూహించుకున్న అతని గుండెలో భయం!!

చివరికి — శ్రేయకి తన కొడుకు ప్రశాంత్ బ్రతికి దొరికాడు — అవిటికాలితో.

స్టేషన్ మాస్టర్‌కి వెయ్యి రూపాయల క్యాష్ అవార్డు దొరికింది.

రాంసింగ్ జైల్లోకి వెళ్ళిపోయాడు.

ఎందుకంటే —

ధర్మదేవతకి అప్పుడు కేవలం కళ్ళకి గంతలు మాత్రమే కట్టబడిలేవు.

అప్పుడామె శిలా విగ్రహంలో కూడా చట్టంతో వ్రాయబడిన అక్షరాల కుబుసం ఆవరించింది. అంతే! *